www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -203 శనివారం 5 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

# అయిదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్



## తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై విచారణ.. స్వతంత్ర సిట్ కు సుప్రీంకోర్టు ఆదేశం

- సిట్ విచారణపై ఎలాంటి సందేహాలు లేవన్న సొలిసిటర్ జనరల్
- సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు

ఢిల్లీ: అక్టోబర్ 4,ప్రజావినికిడి:
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టు అయిదుగురు సభ్యులతో విచారణ కమిటీ వేయాలని అదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు,ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉండాలని సూచించింది. కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, వైసిపి ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమసంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై ఈ సోమవారం విచారణ జరిగింది.. అనంతరం ఆ విచారణ నేటికి వాయిదా పడింది. నేడు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం దీనిని విచారించింది. . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే (సిట్) కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరపున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. “మొత్తం అంశాన్ని పరిశీలించాను. సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. వచ్చిన ఆరోపణల్లో నిజం ఉంటే ఆమోదయోగ్యం కాదు. తిరుమల శ్రీవారికి దేశవ్యాప్తంగా భక్తులున్నారు. సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది” అని చెప్పారు. అనంతరం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

### రేవంత్ రెడ్డి మొనగాడు కాదు..
# మోసగాడు



2లో.

రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదుఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సే..

తొర్రూరు రైతు ధర్నాలో

మాజీ మంత్రి హరీష్ రావు సెటైర్లు..

# నెత్తురోడిన దండకారణ్యం

40 మంది మావోయిస్టుల మృతి



2లో.

- ఛత్తీస్‌గఢ్ లో పోలీసులకు.. మావోయిస్టులకు ఎదురు కాల్పులు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- భారీగా ఆయుధాలు స్వాధీనం

# రాష్ట్రం లో సరికొత్తగా స్పోర్ట్స్ పాలసీ



- యువతను ప్రపంచస్థాయి క్రీడాకారులుగా తీర్చదిద్దడమే లక్ష్యం
- గచ్చిబౌలి స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ
- యూనివర్సిటీలో దాదాపు 13 కోర్సులు
- కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై సీఎం రేవంత్ సమీక్ష

(హైదరాబాద్):అక్టోబర్ 4,ప్రజావినికిడి:
అద్భుతమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్ ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. అధికారులు తయారు చేసిన కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, క్రీడలు, యువజన అభ్యున్నతి శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం ఈ సమావేశంలో పాల్గొన్నారు. **మిగతాది 2లో...**

# నెలాఖరుకు కొత్త రెవెన్యూ చట్టం



2లో.

- సుదీర్ఘ కసరత్తు తర్వాతే
- ఆర్ఓఆర్ చట్టం సిద్ధం
- దసరా నుంచి డబుల్ బెడ్ రూం
- ఇళ్ల పంపిణీ: మంత్రి పొంగులేటి

# జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదు.. : సుప్రీంకోర్టు..

(హైదరాబాద్): అక్టోబర్ 4,ప్రజావినికిడి:
ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసే జర్నలిస్టులపై కొందరు క్రిమినల్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుంటారు. అయితే దీనికి సంబంధించి సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాస్తే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని పేర్కొంది. ఇలా చేయడం వల్ల భావా ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే అని తెలిపింది.తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఓ జర్నలిస్టు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ సందర్భంగానే సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఈ కేసులో ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆ జర్నలిస్టుకు మధ్యంతర రక్షణ కల్పించింది.ఇక వివరాల్లోకి వెళ్తే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్ట్ ప్రభుత్వ పాలనా విభాగంలో కుల సమీకరణలకు సంబంధించి ఓ కథనం రాశారు.ఈ వ్యవహారంపై యూపీ పోలీసులతో పాటు మిగతా ప్రాంతాల్లో కూడా కేసులు నమోదయ్యాయి. వీటిని కొట్టివేయాలని కోరుతూ అభిషేక్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.దీనిపై విచారించిన ధర్మాసనం.. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ



కథనాలు రాసినంత మాత్రాన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని వ్యాఖ్యానించింది. ప్రజాస్వామ్య దేశాల్లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలని చెప్పింది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%ఖ%) జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుందని తెలిపింది.కేవలం జర్నలిస్టులు రాసిన కథనాలను విమర్శలుగా భావించి.. వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని పేర్కొంది.ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను నవంబర్ 5కు వాయిదా వేసింది.



## ఎస్సీ, ఎస్టి వర్గీకరణపై తీర్పు సబబే

రివ్యూ పిటిషన్లు చెల్లనేరవు

కొట్టివేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

ఏడుగురు సభ్యుల విస్తృత

ధర్మాసనం రూలింగ్

న్యూఢిల్లీ : ఎస్సీ ఉప వర్గీకరణ (ఎబిసిడి) తీర్పు సమీక్షకు దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఎస్సీల రిజర్వేషన్ల కోటాలో ఉప కులాల వర్గీకరణకు రాష్ట్రాలు రాజ్యాంగయుతంగా అధికారం ఇస్తూ ఇచ్చిన తీర్పు కోటా సంబంధిత విషయంలో సంచలనానికి దారితీసింది. కోటాలోనే అంతర్గత కోటా కల్పన అంశం పలు స్థాయిల్లో సానుకూల, వ్యతిరేక స్పందనలకు దారితీసింది. **మిగతాది 2లో...**

# రాష్ట్రం లో సరికొత్తగా స్పోర్ట్స్ పాలసీ

**(మొదటి పేజీ తరువాయి)**
క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. వివిధ ఆటల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుసరించాల్సిన అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్‌లో నిర్వహించాలన్నారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి చైర్మన్ ను నియమించాలని, యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా బాధ్యతలు అప్పగించాలని సూచించారు.
స్పోర్ట్స్ యూనివర్సిటీలో దాదాపు 13 కోర్సులు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. క్రికెట్, హాకీ, ఫుట్బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్ లో పొందుపరిచారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణంలో ఇప్పటికే వివిధ క్రీడలకు రెడీమేడ్ సదుపాయాలున్నాయని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వాటిని అధునాతనంగా అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియాలు అన్నింటినీ స్పోర్ట్ హబ్ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్ లాంటివన్నింటినీ గుర్తించి.. ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు.
రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించటం నుంచి వారికి చదువులకు ఆటంకం లేకుండా.. అటు జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన ప్రావీణ్యం నేర్పించే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లన్నీ పరిష్కరించేలా కొత్త పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మన ప్రాంతంలో ఉన్న భౌగోళిక పరిస్థితులతో పాటు.. మన ప్రాంత యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకే ప్రాధాన్యమివ్వాలని అప్రమత్తం చేశారు. దేశ విదేశాల్లో ఉన్న కోచ్ లను రప్పించాలని, అక్కడున్న యూనివర్సిటీల సహకారం తీసుకునేలా ఎంవోయూలు చేసుకోవాలని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఏ స్థాయి పోటీల్లో విజయం సాధించిన వారికి ఎంత ప్రోత్సాహకం అందించాలి, ఎవరికి ఉద్యోగం ఇవ్వాలి.. అనే మార్గదర్శకాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణపై తీర్పు సబబే

**(మొదటి పేజీ తరువాయి)**
తమ ధర్మాసనం ముందుకు వచ్చిన పది రివ్యూ పిటిషన్లను ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ సహా ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పరిశీలించింది. ఈ తీర్పు విషయంలో ఎటువంటి తప్పిదం జరగలేదని, పొరపాటు అనేది లేదని నిర్ధారించినట్లు ధర్మాసనం తెలిపింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, విక్రమ్ నాథ్, బేలా త్రివేది, పంకజ్ మిత్తల్, మనోజ్ మిశ్రా, సతీష్ చంద్ర శర్మ సభ్యులుగా ఉన్నారు. తమ అప్పీళ్లను ఓపెన్ కోర్టులో విచారణకు స్వీకరించాలనే వాదనను కూడా అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. తమ కీలక తీర్పు 2013 సుప్రీంకోర్టు రూల్స్‌కు అనుగుణంగా వెలువరించడం జరిగింది. సంబంధిత ఏ నిబంధనలకు అనుగుణంగా కూడా పిటిషన్లకు అనుగుణంగా సమీక్ష జరపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతున్నట్లు బెంచ్ పేర్కొంది. ఎబిసిడి కోటా విషయంలో వెలువడిన తీర్పులో విరుద్ధ తీర్పు వెలువరించిన జస్టిస్ త్రివేది కూడా ఇప్పుడు పిటిషన్లను తిరస్కరించిన ధర్మాసనంలో ఒక్కరిగా ఉన్నారు. అన్ని రివ్యూ పిటిషన్ల పరిశీలన జరిగింది. ఇంతకు ముందటి తీర్పు సక్రమం అని నిర్ధారణ జరిగింది. ఇక 2013 సుప్రీంకోర్టు రూల్స్‌లోని ఆర్డర్ రూల్ 1 మేరకు కూడా సమీక్షకు వీలు లేదని తేల్చిచెప్పారు.ఎబిసిడి వర్గీకరణకు సంబంధించి ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఎస్‌సిలలోనే కొన్ని ఉప కులాలు సామాజికంగా , ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వారి అభ్యున్నతికి వీలుగా ఉప వర్గీకరణ అవసరం ఉందని అప్పట్లో కోర్టు తీర్పు ఇచ్చింది. అప్పట్లో జస్టిస్ త్రివేది తమ ప్రత్యేక సమగ్ర 85 పేజీల తీర్పులో ఉప వర్గీకరణ అంశం కేవలం పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. ఏ ఒక్క కులాన్ని అయినా ఎస్‌సి లిస్ట్‌లో చేర్చడం లేదా మినహాయించడం అనేది పార్లమెంట్ చేపట్టాల్సిన విషయం. దీనిని రాష్ట్రాలు ఏ విధంగా చేపడుతాయి? ఈ అధికారం వాటికి ఉండదని తమ తీర్పులో తెలిపినా, ప్రధాన తీర్పుతో ఆమె ఏకీభవించారు. అయితే ఎస్‌సిలు సారూప్య సమ్మిళిత వర్గం . ఇందులో ఉప వర్గీకరణ అసంబద్ధం అవుతుంది, పైగా రాష్ట్రాలు ఉపవర్గీకరణకు దిగడం రాజ్యాంగ విరుద్ధం అవుతుందని వివరించారు. అయితే ఇంతకు ముందటి తీర్పులను తప్పుపడుతూ అప్పటి తీర్పు ఉప వర్గీకరణ సరైనదే అని రూలింగ్ ఇచ్చింది.

# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

## తొర్రూరు రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు సెటైర్లు..


మహబూబాబాద్ అక్టోబర్ 4,ప్రజావినికిడి:
పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని, కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క – సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడిలా మాట్లాడాడని, కానీ ఆయన ఇప్పుడు ఆయన మోసగాడని తెలిపోయిందని ఎద్దేవా చేశారు. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తానని ఇప్పుడు సప్పుడు లేదని అన్నారు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరాడు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వొచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4,314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీష్‌రావు గుర్తుచేశారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నాడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే యత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. ఆగస్ట్ 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని అన్ని దేవుళ్లపై ఒట్టుపెట్టి మోసగాడిగా మారారని హరీష్‌రావు విమర్శించారు. 31 కుంటి సాకులు చెప్పి రేవంత్ రుణమాఫీ ఎగ్గొడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దసరాలోపు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని హరీష్‌రావు కోరారు. హామీలు అమలు చేసే వరకూ రేవంత్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సేనని హరీష్‌రావు విమర్శించారు.రైతులు చనిపోయినా రేవంత్‌కు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసన వచ్చినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు నిలదీయాలని అన్నారు. రేవంత్ రెడ్డి గుండాగిరిచేస్తే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకోరని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. పాలకుర్తికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండి కూడా అభివృద్ధి జరగడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్, అబద్దాలకోరు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. శుక్రవారం తొర్రూరులో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, మాలోతు కవిత, రుణమాఫీ కానీ రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకరరావు మాట్లాడుతూ%ొ% సీఎం అయ్యాక రేవంత్‌రెడ్డి అబద్దాలు ఎక్కువ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఎందుకు ఓడించామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. రుణమాఫీ చేసేదాక వదిలిపెట్టామని ఎర్రబెల్లి హెచ్చరించారు.

# నెలాఖరుకు కొత్త రెవెన్యూ చట్టం

నిజామాబాద్ అక్టోబర్ 4,ప్రజావినికిడి:
ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు విజయదశమి కా నుకగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఆయన శుక్రవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొం డా సురేఖలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ధరణి దరఖాస్తులు, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు, ఫ్యామిలీ డిజిటల్ సర్వే తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. డబుల్ ఇండ్ల పంపిణీకి సంబంధించి లబ్ధిదారులుగా ఉండాలన్నదే ప్రభు త్వం వారం రోజుల్లో మార్గదర్శకాలు చే స్తుందని, విద్యుత్, శానిటేషన్, నీటి సౌక ర్యం, మౌలిక సదుపాయాలు ఉన్న ఫలం గా అందుబాటులోకి తేవాలని, ఇందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. వివిధ దశలలో ఉన్న మిగతా ఇండ్ల నిర్మాణాలను రాబోయే రో జుల్లో పూర్తి చేయాలన్నారు. అలాగే ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని, ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు చేయనున్నామని ఆయన అన్నారు. అలాగే గత ప్రభుత్వం ధరణి పేరుతో లక్షలాది మం ది ప్రాణాలతో చెలగాటమాడిందని, రైతుల్లోనూ అభద్రతా భావానికి గురయ్యారని అందుకే ధరణి బాధల నుంచి విముక్తి కలిగించే కొత్త చట్టానికి తమ ప్రభుత్వం సమగ్ర, నూతన ఆర్‌ఓఆర్ చట్టాన్ని రూపొందించిందని ఆయన వెల్లడించారు. ఈనెలాఖరుల్లోపు కొత్త ఆర్‌ఓఆర్ చట్టం అమల్లోకి తెస్తామని, యావత్తు దేశానికే ఈ కొత్త చట్టం ఆదర్శంగా నిలువబోతుందన్నారు. రెవెన్యూ చట్టంలో మార్పులు చేయాలనుకునే వారికి కొత్త ఆర్‌ఓఆర్ యాక్టు ఎంతో ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనేక మంది నిపుణులను, మేధావులను, సామాజిక నేతలను సంప్రదించి సుదీర్ఘ కసరత్తులు చేసిన తర్వాతే ఆర్‌ఓఆర్ చట్టాన్ని సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వాలనే సంకల్పంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డును జారీ చేయడానికి ముందుగానే పైలట్ సర్వే నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో ఆరోగ్యశ్రీ సేవలతో పాటు విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల ఫ్యామిలీ డిజిటల్ కార్డునే ప్రామాణికంగా పరిగణిస్తామన్నారు.

# గ్రూప్-1పై తీర్పు రిజర్వ్

## పరీక్షల రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్లపై
## వాదనలు విన్న హైకోర్టు మెయిన్స్ పరీక్షలకు
## సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఉత్కంఠ




(హైదరాబాద్)అక్టోబర్ 4,ప్రజావినికిడి:
టిజిపిఎస్‌సి గ్రూప్1 పరీక్షలను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరి గింది. అటు పరీక్షలను రద్దు చేయాలంటూ పిటిషన్లు దాఖలు చేసిన పిటిషనర్ల వాదనలతో పాటు టిజిపిఎస్‌సి వాదనలను కూడా సానుకూలంగా విన్న కోర్టు తీర్పును రిజర్వ్ లో ఉంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గ్రూప్1లో తప్పుడు ప్ర శ్నలు వచ్చాయని, వాటిని తొలగించి, మెరిట్ జాబితా విడుదల చేయాలని పిటిషనర్లు కోర్టుకు తమ వాదన వినిపించగా, సబ్జెక్ట్ నిపుణుల క మిటీ పరిశీలన తర్వాతే కీ రూపొందించామని టిజిపిఎస్‌సి ధర్మాసనానికి వివరించింది. ఈ క్రమంలోనే తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ధ ర్మాసనం వెల్లడించింది. ఇదిలా ఉంటే ఈ నెల 21 నుంచి మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉండడంతో ఆ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది.
ఇదిలా ఉంటే గ్రూప్1 పరీక్షను రద్దు చేయాలని, ఎస్‌టి రిజర్వేషన్ల పెంపు చెల్లదని, తప్పుడు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు విడుదల చేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పలు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే టిజిపిఎస్‌సి తరపు న్యాయవాది ప్రిలిమి నరీ పరీక్షలపై వచ్చిన అభ్యంతరాలకు అర్థం లేనివని, పిటిషనర్‌లు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా పిటిషన్‌లు దాఖలు చేశారని, ఏదో ఓ పుస్తకాన్ని ప్రామాణికంగా చేసుకుని పరీక్షల్లో ప్రశ్నలే తప్పనడం సమంజసం కాదని, 3 లక్షల మందిలో ఒకరిద్దరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, ఇది మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న వారిని అయోమయానికి గురిచేసే చర్యని ఆక్షేపించారు. ఈ క్రమంలోనే తీర్పును శుక్రవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం తీర్పునిచ్చింది.

# పీకల్లోతు నష్టాల నుంచి లాభాల్లోకి ఆర్టీసీ

**రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ -నిజామాబాద్ రీజియన్ లో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం**

నిజామాబాద్ అక్టోబర్ 4,ప్రజావినికిడి:
పీకల్లోతు నష్టాల నుంచి ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నిజామాబాద్ నిజామాబాద్ రీజియన్ లో 13 ఎలక్ట్రిక్ బస్సులను శుక్రవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేలు, ధనుపాల్ సూర్య నారాయణ, భూపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మేయర్, ఆర్టీసి ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పొన్నం బస్సులో ప్రయాణించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసి గత 10 సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనకుండా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఒక రిటైర్డ్ ఈడీని పెట్టి ఆర్టీసి ఉనికికే ప్రమాదం తెచ్చారని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం మమాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడంతో ఈరోజు వరకు ఆర్టీసీలో 94 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. రూ.3500 కోట్ల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల రూపంలోకి తీసుకొచ్చి పీఆర్సీ బకాయిలు తీర్చిందన్నారు. మహాలక్ష్మి పథకం విజయవంతమైందని, దీని వెనుక ఆర్టీసి ఉద్యోగులు నిరంతరం శ్రమ ఉందని మంత్రి పొన్నం కొనియాడారు. రాఖీ పౌర్ణమి రోజు గతంలో ఎప్పుడు లేని విధంగా మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని తెలిపారు. నిజామాబాద్‌లో 67 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని, ఈరోజు13 బస్సులు ప్రారంభించామని వారం రోజుల్లో మిగిలిన బస్సులను తీసుకు వస్తామని చెప్పారు. కారుణ్య నియామకాలు చేపట్టి ఆర్టీసీని ముందుకు తీసుకుపోతున్నామని, ఆర్టీసికి ప్రజల సహకారం ఎంతో ఉందని తెలిపారు.




# నెత్తురోడిన దండకారణ్యం

అక్టోబర్ 4,ప్రజావినికిడి:
ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. పోలీసుల ఎదురుకాల్పుల్లో 40 మంది మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ-నా రా య్ ం ణ ప్ ూ ర్ సరిహద్దులోని అబూజ్ మాఢ్ అటవీప్రాంతంలో ఈ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు భారీగా ఆటోమేటిక్ ఆయుధాలను, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.కాగా, మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. కేంద్ర బలగాలు, చత్తీస్ గఢ్ పోలీసులతో కూడిన సంయుక్త కార్యాచరణ బృందం ఈ కాల్పుల్లో పాల్గొంది. భద్రతా బలగాలకు ఎలాంటి హాని జరగలేదని ఓ అధికారి తెలిపారు.



# తిరుమల శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుపతి అక్టోబర్ 4,ప్రజావినికిడి:
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం 5.45 నుండి 6 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రాశస్త్యం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని, ధ్వజపటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, ఆగమ సలహాదారులు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు



# మహిళా మంత్రి కొండా సురేఖను అగౌరవపరచిన వారిని శిక్షించాలి..

### ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలు తిరగబడతాయి.. ప్రజల అభివృద్ధి కోసం కృషి ట్రోలింగ్ చేస్తారా...

### కొండా సురేఖను అగౌరవపరచడం పై మహిళ లోకం స్పందించాలి... తెలంగాణలో ప్రతిపక్షాలు భూస్థాపితం కాక తప్పదు.


### కొండ సురేఖకు మానసిక క్షోభ కలిగిస్తారా.. ఖబర్దార్ బిసి సాధికార సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెల్లెపల్లి వెంకటేశ్వరరావు (జెవిఆర్) హెచ్చరిక..

ప్రజావినికిడి,(హైదరాబాద్): అక్టోబర్ 4
తెలంగాణ ఆడపడుచు మంత్రి సీనియర్ శాసన సభ్యురాలు కొండ సురేఖను సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే తీవ్రత పరిణామాలు ఎదురవుతాయని తెలంగాణ సాధికార సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెల్లపల్లి వెంకటేశ్వరరావు హెచ్చరించారు.
మహిళ మంత్రి కొండ సురేఖను అవమానించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ కు మహిళ లోకానికి జరగకూడని అవమానం జరిగిందని ఆయన ఆక్రోషం వెలిబుచ్చారు.కొండ సురేఖ భర్త కొండ మురళి తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమ బాటలు వేసి, తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమ నాయకులు అని అన్నారు. రాజకీయం కోసం ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా అభివృద్ధి చెంది, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రివర్గంలో మహిళ మంత్రిగా కొనసాగిన కొండా సురేఖ పూర్తిగా ప్రజల అభిమానంతో, స్వయంకృషితో ఎదిగి, మళ్లీ మంత్రి స్థానం సంపాదించుకోవడానికి తట్టుకోలేని కొందరు కుట్రలు,కుతంత్రాలకు తెర లేపారని జెవిఆర్ విమర్శించారు.ప్రజల కోసం సేవ చేస్తూ, ముఖ్యంగా మహిళలోకానికి ఎంతో ఓపికగా కొండ సురేఖ సేవలు చేస్తున్నారని జేవియర్ కొనియాడారు.ప్రజల అవసరానికి అన్ని వేళల్లో,ఎప్పుడూ ఎస్సీ,ఎస్టీ,బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న కొండ సురేఖను అగౌరవ పరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు రావడం చాలా బాధాకరమైన విషయమని,మహిళా లోకానికి గొడ్డలి పెట్టు లాంటిదని జెవిఆర్ అన్నారు.సోషల్ మీడియా లో ట్రోలింగ్ చేసిన వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జె.వి.ఆర్ అన్నారు.లోకజ్ఞానం లేకుండా,దూకుడు స్వభావం ప్రవర్తించే వారి జోలికి పోకుండా, సౌమ్యంగా ప్రజా సేవ చేసుకుంటూ తన పని తాను చేసుకుంటూ, సమాజంలో మంచి పేరు తెచ్చుకునే స్వభావం ఉన్న కొండ సురేఖ మీద వ్యంగ్యమైన ఫోటోలతో,వ్యంగమైన స్వభావంతో ప్రవర్తిస్తూ అవమానపరిచిన వారి పట్ల తెలంగాణ సమాజం క్షమించదని జల్లేపల్లి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. యావత్ భారతదేశ మహిళా సమాజం దీనిని ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ట్రోలింగ్ ను ఎవరైతే



ప్రోత్సహిస్తున్నారో, వాళ్ల కుటుంబ సభ్యుల మెడకు కూడా రేపు ట్రోలింగ్ చుట్టుకొనే ప్రమాదం ఉంటుందని జివిఆర్ హెచ్చరించారు. సమాజానికి ఉపయోగపడే వాళ్ళ పై,ఇలాంటి పోస్టులను పెట్టడానికి సోషల్ మీడియాలో సిద్ధమయ్యే వారిపై వారి కుటుంబ సభ్యులే తిరగబడాలని జేవియర్ సూచించారు.ట్రోలింగ్ చేసిన వాళ్లు ఇప్పటివరకు పశ్చాతాపం పడిన సందర్భం లేదని జేవిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ మహిళగా,రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ తనపై ట్రోలింగ్ చేసిన వారిపై చర్యలకు ఉపక్రమించలేదని జెవిఆర్ గుర్తు చేశారు. పైగా తన ఆవేదనను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పబ్లిక్ గా కన్నీటి పర్యంతమయ్యారని జెవిఆర్ వివరించారు. ఇప్పటికైనా సోషల్ మీడియాలో మంత్రి సురేఖను అవమానపరిచిన వారు తల వంచి సిగ్గు తెచ్చుకోవాలని జేవియర్ సూచించారు.కొండ సురేఖ ను సోషల్ మీడియాలో జరిగిన అవమానం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు క్షమాపణ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అవమానపరిచిన వారిపట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరిన విషయాన్ని కూడా జే వి ఆర్ గుర్తు చేస్తూ, నిజంగానే,ఒకవేళ ఆయన పార్టీకి చెందినవారు ట్రోలింగ్ కు పాల్పడితే పార్టీ తరపున తక్షణమే చర్యలు తీసుకోవాలని జల్లేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మంత్రి ఒకరు మహిళా అధికారులను కించపరిచినప్పుడే చర్యలు తీసుకొని ఉండి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదని జెవిఆర్ అన్నారు.మహిళలంటే గౌరవం లేని అలాంటి వ్యక్తులే ఇప్పుడు మంత్రి సురేఖ మీద ట్రోలింగ్ పాల్పడుతున్నారనే అనుమానం తమకు కలుగుతుందని జెల్లెపల్లి వెంకటేశ్వరరావు వ్యక్తం చేశారు.

## సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన దశరథ్



ప్రజావినికిడి,(అంబర్ పేట్): గత నెల రోజులుగా తిరుమల ఏడుకొండల స్వామి ప్రసాదం లడ్డుల లోపాలు జరుగుతున్న తంతును నేడు సుప్రీం కోర్టు రివ్యూ చేసిన అనంతరం జస్టిస్ గవాయి ఓ సంస్థతో దర్యాప్తునకు ఆదేశించడంపై సుప్రీం కోర్టు నిర్ణయాన్ని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జంగం దశరథ్ హర్షం వ్యక్తం చేశారు. సీబీఐ డైరెక్టర్ తోపాటు ఎఫ్ఎస్ఎస్ ఏఐతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోని ఇద్దరు పోలీస్ అధికారులను నియమించడం సంతోషదాయకమన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పెట్ మహంకాళి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకుని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.అలాగే భక్తులు అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,కమిటీ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో పాలమాకుల నుండి ముచ్చింతల్ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ శశాంక్ కు వినతి పత్రం అందజేసిన

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహా..



ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 04: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో పెండింగ్ లో ఉన్న పాలమాకుల నుండి ముచ్చింతల రోడ్డును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ని కోరడం జరిగింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో గల పాలమాకుల నుండి ముచ్చింతల వరకు రోడ్డును అప్పటి ప్రభుత్వం 1 కోటి 49 లక్షలతో రూపాయలతో మంజూరు చేసి 2015 జూన్ 13న పనులు ప్రారంభిస్తూ శిలాఫలకం వేసినప్పటికీ ఇప్పటివరకు ఆ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు వెంటనే ఆ రోడ్డును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ రోడ్డు ప్రజలకు అందుబాటు లేకపోవడంతో చిన్న తుప్పర పెద్ద తుప్పర నుండి వెళ్లాలంటే ఏడు కిలోమీటర్లు అవుతుంది ఇటు మదనపల్లి నుంచి వెళ్లాలంటే ఆరు కిలోమీటర్లు ఎక్కువ అవుతుంది దయచేసి ప్రభుత్వం వారు కోటి నలభై తొమ్మిది లక్షల రూపాయలు ఈ రోడ్డు కోసం మంజూరైనటువంటి డబ్బులను కేటాయించి ఈ రోడ్డు నిర్మాణం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కందుకూరు మండల్ మాజీ తాజా జడ్పిటిసి బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్



ప్రజావినికిడి,(కందుకూరు): మండలం మాజీ తాజా జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిర్ర సాయిలు కలసి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ,బొక్క జంగారెడ్డి ప్రజల కోసం ఎంతో సేవ చేశారని ఎప్పుడు ప్రజలతోటే ఉండే మనిషి అని ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మనస్తతమని ఎవరు ఏ ఆపదలో ఉన్న సహాయం చేసే గుణమని అలాంటి మంచి గొప్ప నాయకుడని ఈ జన్మదినం సందర్భంగా బొక్క జంగారెడ్డి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గుండు నరసింహ,కొర్ని వెంకటేష్,రుక్ల నాయక్,ఈశ్వర్, బుచ్చిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు..

### రెండవ రోజు గాయత్రి దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు




ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): అక్టోబర్ 04:
దేవి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ టీచర్స్ కాలనీ కట్టమైసమ్మ దేవాలయంలో రెండవ రోజు గాయత్రి దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పరిశీలించిన

### : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

### మాజీ జెడ్పీటిసి తన్వి రాజు ముదిరాజ్..



ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 4
,శంషాబాద్ మండలం పెద్దతుప్రా తండాలో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వేను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి తన్వి రాజు ముదిరాజ్, పరిశీలించారు.సర్వే జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేలో గ్రామస్తులందరూ తమ కుటుంబ సభ్యుల వివరాలు సిబ్బందికి అందించాలని ఆయన కోరారు.ఈ డిజిటల్ కార్డు ద్వారా భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సులువు అవుతుందని ఆయన అన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద ఈ తండా ఎంపీగా చేశారని, దీంట్లో సాధ్యాసాధ్యాలను పరిశీలించి రాష్ట్రమంతా ఈ డిజిటల్ కార్డులను ప్రవేశపెట్టనున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,కే చంద్ర రెడ్డి,మండల అధికారులు,మండల నాయకులు,పెద్ద తుప్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి రూ.1కోటి చెక్కు అందజేత..

### రేవంత్ రెడ్డిని కలిసిన ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు..



ప్రజావినికిడి
, (హైదరాబాద్):
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ సహాయనిధి కోసం ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు 1 కోటి రూపాయలకు పైగా చెక్కును అందజేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో స్వయంగా కలుసుకున్న ఆల్ ఇండియా బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సీనయ్య,అనిరుద్ గుప్తా,ఎస్ఎన్ రెడ్డి, సచ్చితానంద రెడ్డి,బి. సుధాకర్ రావు, డివిఎన్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,యు.సురేందర్ వి. భాస్కర్ రెడ్డి,వి. సత్యమూర్తి,షాద్ నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాంధ్ర కాశీనాథ్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా కలుసుకొని చెక్కును అందజేసిన వారిలో ఉన్నారు. వరదల కారణంగా రాష్ట్రంలో ఏర్పడ్డ విపత్తుకు తమ వంతు సహకారంగా ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ తరపున వారు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భూలక్ష్మమ్మ దేవాలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు..

### గ్లాడియేటర్స్ యూత్ అసోసియేషన్ అధర్యంలో

### ఘనంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు..

### వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): అక్టోబర్ 4,కోకాపేట్ గ్రాడ్యుయేషన్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా భూలక్ష్మమ్మ దేవాలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాలను ధరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మున్నూరు కాపు కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులను కేటాయించాలి..

## పాలకవర్గాన్ని ప్రకటించాలి.. ప్రభుత్వానికి తెలంగాణ మున్నూరు కాపు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఏ.మహేందర్ పటేల్ విజ్ఞప్తి..



(హైదరాబాద్): అక్టోబర్ 4,
తెలంగాణలో బీసీలలో అత్యధిక జన బలం కలిగి,అన్ని రంగాలలో అనగదొక్కబడుతూ మున్నూరు కాపుల విద్యా, ఉద్యోగ,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.మహేందర్ పటేల్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత 15 సంవత్సరాల నుండి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరు కాపు లోని అన్ని సంఘాలు ముక్తకంఠంతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకొస్తున్నాయని అన్నారు.మున్నూరు కాపు ప్రజాప్రతినిధులను ప్రతి ఒక్కరిని కలుసుకుంటూ కాపు కార్పొరేషన్ ఏర్పాటు వెయ్యి కోట్లతో ఏర్పాటు చేస్తే, ముఖ్యంగా మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం కాబట్టి, వ్యవసాయానికి అవసరమాయే పనిముట్లు,యంత్ర పరికరాలు వారికి సబ్సిడీ రూపంలో ఇస్తే బాగుంటుందని ఏ.మహేందర్ పటేల్ సూచించారు. వ్యవసాయంలో ఇంకా ముందుకు వెళ్లి కొత్త రకాలైన ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేస్తూ మరింత అభివృద్ధి సాధిస్తారని, అదేవిధంగా విదేశీ విద్య కోసమై వివిధ దేశాలకు వెళ్లే నిధులను కార్పొరేషన్ నుంచి ఇస్తే బాగుంటుందని మహేందర్ పటేల్ సూచించారు.ఆ విధంగా యువతీ, యువకులు ప్రయోజకులై మరింత అభివృద్ధి సాధిస్తారని, తెలంగాణలో వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కోసమై అందరూ కలిసికట్టుగా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో పోరాటాల ద్వారా కార్పొరేషన్ సాధనకై పని చేసినప్పటికీ ఫలితం దక్కలేదని, మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అందులో పొందపరచడం జరిగిందని,ఇచ్చిన హామీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కాంగ్రెస్ పార్టీ వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేయడం జరిగిందని అభినందించారు. అందులో మున్నూరు కాపుల కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీవో ఇవ్వడం జరిగిందని మహేందర్ పటేల్ హర్షం వెలిబుచ్చారు. ప్రభుత్వం వెంటనే 1000 కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించి దానికి చైర్మన్ అలాగే రాష్ట్రస్థాయి డైరెక్టర్లను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అలాగైతే మున్నూరు కాపుల అభివృద్ధి ముందుకు సాగుతుందని,ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మున్నూరు కాపుల పాత్ర కూడా ఉందని గుర్తుచేస్తూ మరొకసారి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా ఏ మహేందర్ పటేల్ విజ్ఞప్తి చేశారు.అలాగే బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ కు విన్నపిస్తూ మున్నూరు కాపుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వెంటనే కార్పొరేషన్ చైర్మన్ అలాగే డైరెక్టర్ నియమించాలని త్వరలో నియమించే మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని, ప్రభుత్వము నియమించబోయే నామినేటెడ్ పదవులలో మున్నూరు కాపులకు సమచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి ని ప్రత్యేకంగా కోరడం జరుగుతుంది.

# విజయం కోసం సంఘర్షణ తప్పదు..

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

- క్రీడాకారులు లక్ష్యంపై గురి పెట్టాలి..
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రారంభించిన నేతలు..
- బీఆర్ఎస్ యువ నాయకుడు నందవరం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో
- జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్..
- జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు 70 క్రికెట్ టీంలు..
- ఇరుజట్ల మధ్య టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన నేతలు..
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బౌలింగ్.. అంజయ్య యాదవ్ బ్యాటింగ్..






ప్రజావినికిడి,(షాద్ నగర్):
జీవితమే ఒక సంఘర్షణ అని అనునిత్యం ఏదో రకంగా సమాజంలో సంఘర్షణ పడుతూనే ఉంటామని క్రీడల్లో కూడా యువకులు తమ సత్తా చాటాలని గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులు లక్ష్యం లక్ష్యాన్ని గురి తప్పకూడదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ సూచించారు.పట్టణ విఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కే నరేందర్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వారు మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడలను స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు.క్రీడల వల్ల ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయని వారు అన్నారు.ఒక ప్రాంత పేరు చరిత్రలో ఉండాలంటే క్రీడలు దోహదపడతాయని అన్నారు.క్రీడాకారులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యాన్ని గురి తప్పకుండ కొట్టాలని సూచించారు. పురాతన కాలంలో దేవతలు కూడా క్రీడలు ఆడేవారని ఆనాటి నుండి ఈనాటి వరకు క్రీడలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఈ సృష్టిలో ఉందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.

### మానవ సేవలో తరిస్తున్న నంధారం అశోక్ యాదవ్

మానవసేవే మాధవసేవ అంటూ తమ పార్టీ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ ఇతరులకు స్ఫూర్తిగా సమాజానికి ఒక ఆదర్శవంతంగా సేవా కార్యక్రమాలు తీసుకోవడం ఎంతో అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ప్రశంసించారు.ఇటీవల కాలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తనను ఎంతగానో ఆకట్టుకుంటున్నాడని అశోక్ యాదవ్ ను పొగిడారు.రంగంపల్లికి చెందిన రైతుకు ఒక ఆవును ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడని ప్రత్యేకంగా అభినందించారు.అదే విధంగా ఎప్పుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా అశోక్ యాదవ్ వెంటనే ముందుగా స్పందించడం గొప్ప విషయమని అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా వ్యాపార పరంగా అశోక్ యాదవ్ మరింత అభివృద్ధి సాధించాలని,ఈ టోర్నమెంటును ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నందుకు పలువురు అశోక్ యాదవ్ ను ఆశీర్వదించారు.

### ఎమ్మెల్సీ నవీన్ బౌలింగ్ - మాజీ ఎమ్మెల్యే అంజయ్య బ్యాటింగ్..


ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో ఇరుజట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీకి స్థానిక మున్సిపల్ చైర్మన్ కే నరేందర్ టాస్ వేశారు.ఈ సందర్భంగా టోర్నమెంటును ప్రారంభించే క్రమంలో ముందుగా మాజీ ఎమ్మెల్యే యాదవ్ బ్యాటింగ్ చేయగా, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బౌలింగ్ చేశారు.

ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ క్రికెట్ ను ఉద్దేశించి చలోక్తులు విసిరారు. అదేవిధంగా అశోక్ యాదవ్ కూడా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి బౌల్ చేయగా ఆయన బ్యాటింగ్ చేశారు. నేతల ఆటలతో క్రీడాకారులకు ప్రోత్సాహం లభించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజ్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్ సీనియర్ నేతలు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ బచ్చలి నరసింహులు, మహమ్మద్ అజాజ్ (అడ్డు) సుధీర్,మహేష్ మాల,శివ,కబీర్, మున్నా,తదితరులు పాల్గొన్నారు.




# పుష్ప2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం


## అల్లు అర్జున్ ముఖ చిత్రంతో ప్రత్యేకమైన అగరుబత్తి ప్యాక్




ప్రజావినికిడి,(ఖమ్మం): అక్టోబర్ 4,
భారతదేశంలోని ప్రముఖ అగరబత్తిల బ్రాండ్లలో ఒకటైన ఐటిసి మంగళదీప్,ప్రముఖ తెలుగు నటుడు అల్లు అర్జున్ నటించిన, త్వరలో విడుదల కానున్న "చిత్రం" పుష్ప 2: ది రూల్' తో అధికారిక భక్తి భాగస్వామిగా జట్టు కట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని,ఐటిసి మంగళ్‌దీప్ తమ కో-బ్రాండెడ్ లిమిటెడ్ ఎడిషన్ మంగళ్‌దీప్ సెంట్ 3 ఇన్ 1 అగర్బత్తి ప్యాక్ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ %ఔ% అగర్బత్తి వ్యాపార విభాగ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ మాట్లాడుతూ,ఈ ప్యాక్ మొదట దక్షిణ భారత మార్కెట్లో విడుదల చేయబడుతుందని, తర్వాత ఇ-కామర్స్ చానెళ్ల ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఇతర మార్కెట్‌లకు విస్తరించబడుతుందన్నారు.ప్రజలను వారి భక్తి భావముతో అనుసంధానించాలనే మంగళ్‌దీప్ యొక్క నిబద్ధతను ఈ భాగస్వామ్యం వేడుకగా జరుపుకుంటుందన్నారు.పుష్ప 2 జట్టుతో మంగళదీప్ భాగస్వామ్యం అనేది తో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సినిమా యొక్క ఉత్తేజకరమైన ప్రపంచంతో సమ్మిళితం చేస్తుందన్నారు. అల్లు అర్జున్ ముఖ చిత్రం తో వచ్చేటటువంటి పరిమిత-ఎడిషన్ సెంట్ 3 ఇన్ 1 అగరబత్తి ప్యాక్, భక్తులు, అభిమానులను ఆకట్టుకునేలా ఉంటుందని తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ సహ వ్యవస్థాపకుడు రవి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం తమ చిత్రం యొక్క స్ఫూర్తిని మంగళదీప్ వారసత్వం యొక్క గొప్ప సంప్రదాయంతో విలీనం చేస్తుందన్నారు.

# జై మాతా ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రులు..





ప్రజావినికిడి,(మనసురాబాద్): నియోజకవర్గం పరిధిలోని మనసురాబాద్ ఓల్డ్ విలేజ్ లో జై మాతా ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారికి రెండవ రోజు ఘనమైన పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,గత నాలుగేళ్లుగా ఇక్కడ భారీ ఎత్తున అమ్మవారిని ప్రతిష్టిస్తామని తెలిపారు.ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఇంత పెద్ద అమ్మవారి విగ్రహం ఎవరు ఏర్పాటు చేయరని తెలిపారు. చాలా మహిమగల అమ్మవారని ఎలాంటి కోరికలైన నెరవేరుతాయని అన్నారు.మా యూత్ అందరూ ఐక్యమత్యంతో ఈ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానికులు,భక్తులు, మహిళలు, పెద్దలు,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మపల్లి ఆలయ కమిటీలో గ్రామస్తులకు అవకాశం కల్పించాలి..

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతి పత్రం అందజేసిన చౌదర్ గూడ గ్రామ ప్రజల విజ్ఞప్తి..



**ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 04,** శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ గ్రామస్తులు శంషాబాద్ అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీలో చౌదర్ గూడ గ్రామస్తులకు అవకాశం కల్పించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చౌదర్ గూడ గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు.2019 గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు చౌదర్ గూడ గ్రామం నర్కుడ గ్రామపంచాయతీలకే అనుబంధ గ్రామం ఉంది ప్రస్తుతం మా గ్రామం నర్కుడ ఎంపిటిసి పరిధిలో ఉంది పురాతన కాలం నుంచి అమ్మపల్లి ఆలయం అభివృద్ధి కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తు వస్తున్నాం మా గ్రామం నుంచి తలంబ్రాలు పట్టు వస్త్రాలు ఇతర కానుకలు ఆలయానికి సమర్పించుకుంటూ వస్తున్నాం అమ్మపల్లి ఆలయం ఈ స్థాయి అభివృద్ధిలో మా గ్రామ ప్రజలు సహకారం ఉంది అయితే గుడి అభివృద్ధి కి ఎంత సహకారం అందిస్తూ వస్తున్నప్పటికీ మా గ్రామస్తులకు ఆలయ కమిటీలో ఒకసారి కూడా అవకాశం కల్పించలేదు మా గ్రామానికి ధర్మకర్తగా అవకాశం ఇవ్వాలని పలుమార్లు కోరినప్పటికీ వివక్ష చూపించి అవకాశం కల్పించడం లేదని అమ్మపల్లి దేవస్థానం పాలకవర్గం నూతన కమిటీని 16 మంది ధర్మకర్తలతో ఏర్పాటు చేస్తున్నారని తెలిసింది ఈ విషయంలో సహకరించి చౌదర్ గూడ గ్రామ ప్రజలకు కనీసం నలుగురిని ఆలయ ధర్మకర్తలుగా అవకాశం ఇవ్వాలని గ్రామస్తులు సామ్యూల్ రాజ్,ఏపూరి పవన్ కుమార్,భానుచందర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కోరారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613



# మోహన్ నగర్ లోవెవ్ సెలూన్ ఘనంగా ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(కోతపేట):
శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ చౌరస్తాలో నూతన వేవ్ సెలూన్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం వారి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది.అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,కొత్త తిరుమల,తోట మహేందర్ యాదవ్, గట్టు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జరిగిన సిఎం స్పోర్ట్స్ కప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెరిసిన ఎన్‌సిసి క్యాడెట్లు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
(హైదరాబాద్)04 అక్టోబర్,ముఖ్యమంత్రి స్పోర్ట్స్ కప్ ప్రారంభోత్సవ కార్యక్రమం - 2024 , అక్టోబర్ 03 న ఎల్ బి స్టేడియంలో జరిగింది. రాజకీయ,బ్యూరోక్రసీ మరియు సైనిక రంగానికి చెందిన ప్రముఖులతో పాటు సుమారు ఐదు వేల మంది ఈ వేడుకలకు హాజరయ్యారు. ఎన్‌సిసికి చెందిన విశిష్ట సైనికాధికారులు ఎయిర్ సిఎమ్‌డిఈ విఎం రెడ్డి,డిడిజి, కల్నల్ సమీర్ శర్మ, డైరెక్టర్ కల్నల్ సచిన్ నింబాల్కర్,కెసి,కల్నల్ అనిల్,కల్నల్ వెంకటేష్,లెఫ్టినెంట్ కల్నల్ శరత్ అలాగే మేజర్ అంకిత్ పాల్గొనటం తో పాటుగా యువతను ప్రేరేపించారు.ఎన్‌సిసికి చెందిన దాదాపు 150 మంది క్యాడెట్‌లు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అద్భుతమైన ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికి ఎన్‌సీసీ క్యాడెట్ బ్యాండ్ బృందం ఆద్యంతం మంత్రముగ్ధులను చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది.

బ్యాండ్ యొక్క ప్రదర్శన అసాధారణమైనది, వారి రిథమిక్ కోఆర్డినేషన్ అలాగే క్రమశిక్షణతో కూడిన ఎగ్జిక్యూషన్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను పెంపొందించడంతోపాటు శాశ్వతమైన ముద్రను మిగిల్చింది.17 మంది ఎన్‌సిసి క్యాడెట్‌ల బృందం "ఏక్ సూరిలి ఆశా హే" అనే సమూహ గీతాన్ని శ్రావ్యంగా ఆలపించింది,తర్వాత ప్రదర్శించిన బృంద




నృత్యం మరింత మెరుగ్గా ఉంది.కృష్ణ లీలాలో కూచిపూడి ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

ఎఐటిఎస్‌సి 2024లో క్యాడెట్‌ల అత్యద్భుతమైన ప్రదర్శనకు ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు,వారి అంకితభావం, క్రమశిక్షణ అలాగే పోటీతత్వ స్ఫూర్తిని ప్రశంసించారు. ఎఐటిఎస్‌సి 2024లో భాగమైన ఎయిర్ సిఎండిఈ విఎం రెడ్డి, డిడిజి,కల్నల్ సమీర్ శర్మ,దిర్ అలాగే ఎన్‌సిసి క్యాడెట్‌లకు సిఎం అవార్డును అందించడం గర్వించదగిన ఘట్టం, ముఖ్యమంత్రి డిడిజి మరియు ఎన్‌సిసి క్యాడెట్‌లను అభినందించారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి

## :ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):శుక్రవారం రోజు ఎల్బీనగర్నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేసిన ఎల్బీనగర్ శాసనసభ్యుడు సుదీర్ రెడ్డిఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల పరిధిలోని పలువురు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో హాస్పిటల్స్ నందు చికిత్స పొందిన అనంతరం వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులతో కలిసి ఎల్బీనగర్ శాసనసభ్యుడు సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి హాస్పిటల్స్ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను పలువురికి చెక్కులు మంజూరు కావడం జరిగింది.శుక్రవారం రోజు వారి కార్యాలయంలో చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద్ రెడ్డి,జగదీష్ యాదవ్,బైర శంకర్,పండాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం.

## అల్లు అర్జున్ ముఖ చిత్రంతో ప్రత్యేకమైన అగరుబత్తి ప్యాక్




ప్రజావినికిడి,(నిజామాబాద్): భారతదేశంలోని ప్రముఖ అగరబత్తిల బ్రాండ్‌లలో ఒకటైన ఐటిసి మంగళదీప్,ప్రముఖ తెలుగు నటుడు అల్లు అర్జున్ నటించిన, త్వరలో విడుదల కానున్న "చిత్రం" పుష్ప 2: ది రూల్' తో అధికారిక భక్తి భాగస్వామిగా జట్టు కట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని,ఐటిసిమంగళ్‌దీప్ తమ కో-బ్రాండెడ్ లిమిటెడ్ ఎడిషన్ మంగళ్‌దీప్ సెంట్ 3 ఇన్ 1 అగర్బత్తి ప్యాక్ ను విడుదల చేసింది.

ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ %ఆ% అగర్బత్తి వ్యాపార విభాగ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తమాట్లాడుతూ,ఈ ప్యాక్ మొదట దక్షిణ భారత మార్కెట్లో విడుదలచేయబడుతుందని,తర్వాత ఇ-కామర్స్ చానెళ్ళ ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఇతర మార్కెట్‌లకు విస్తరించబడుతుందన్నారు.

ప్రజలను వారి భక్తి భావముతో అనుసంధానించాలనే మంగళ్‌దీప్ యొక్క నిబద్ధతను ఈ భాగస్వామ్యం వేడుకగా జరుపుకుంటుందన్నారు.పుష్ప 2 జట్టుతో మంగళదీప్ భాగస్వామ్యం అనేది తో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సినిమా యొక్క ఉత్తేజకరమైన ప్రపంచంతో సమ్మిళితం చేస్తుందన్నారు. అల్లు అర్జున్ ముఖ చిత్రం తో వచ్చేటటువంటి పరిమిత-ఎడిషన్ సెంట్ 3 ఇన్ 1 అగరబత్తి ప్యాక్, భక్తులు, అభిమానులను ఆకట్టుకునేలా ఉంటుందని తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ సహ వ్యవస్థాపకుడు రవి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం తమ చిత్రం యొక్క స్ఫూర్తిని మంగళదీప్ వారసత్వం యొక్క గొప్ప సంప్రదాయంతో విలీనం చేస్తుందన్నారు.




# ఘనంగా వావ్ కలర్స్ షోరూం ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
శుక్రవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద నూతన వావ్ కలర్స్ షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి మరియు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజిరెడ్డి, శంకరయ్య గౌడ్,రఘు రామ్ నేత, శరత్ కుమార్, పవన్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



# నాగోల్ లో ఘనంగా

## ఈషా వెడ్డింగ్ శారీస్ సెంటర్ ప్రారంభోత్సవం





ప్రజావినికిడి,(నాగోల్):
శుక్రవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని మమత నగర్ రోడ్ నెంబర్ -3 లో నూతన ఈషా వెడ్డింగ్ శారీస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ-సురేందర్ యాదవ్ ప్రారంభించినారు.
అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజలకు సరసమైన ధరలకు మంచి క్వాలిటీ ఉన్న కంచి పట్టు,బనారస్ చీరలను అందించాలి అని అన్నారు.మరియు నాగోల్ డివిజన్ ప్రజలు మీరు ఎక్కడెక్కడికో వెళ్ళవలసిన అవసరం లేకుండా మన నాగోల్ లోనే అతి తక్కువ ధరలకే ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిద్దలా ఐలయ్య,రావుల శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,రాధిక,రాము గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# తరాలు మారిన...యుగాలు గడిచిన ఇంద్రన్న ఎన్నటికి అమరులే....

**మరపురాని ప్రజానేత స్వర్గీయ టైగర్ పట్లోళ్ల ఇంద్రారెడ్డి..**
**ఘనంగా దివంగత నేత స్వర్గీయ తెలంగాణ టైగర్ ఇంద్రా రెడ్డి జయంతి..**





ప్రజావినికిడి,(చేవెళ్ళ): పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో విశేష సేవలందించిన పోరాట యోధుడు దివంగత నేత స్వర్గీయ టైగర్ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల గ్రామం పరిధిలో గల ఇంద్రన్న సమాధి వద్ద కుమారులు కార్తీక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి గార్లతో కలిసి సబితమ్మ ఘనంగా నివాళు లర్పించారు. అంతకుముందు చేవెళ్ల,ఇంద్రారెడ్డి నగర్,చిట్ట0పల్లి గేటు వద్ద స్వర్గీయ ఇంద్రన్న విగ్రహాల వద్ద పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

# వార్ 2 సెట్ లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!



దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.

.......



# ఆ రోజు మెగా ఫ్యాన్స్ కు కిక్కిచ్చే అప్డేట్లు

మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ ఫ్యాన్స్ కోసం మరికొన్ని రోజుల్లో బిగ్ అప్డేట్స్ రానున్నాయి. అసలే ఈ మెగా హీరోలు బిగ్ స్క్రీన్ పై కనిపించి చాలా కాలమైంది. చిరంజీవి చివరగా నటించిన భోళా శంకర్ సినిమా వచ్చి ఏడాది దాటిపోయింది. పైగా ఆ సినిమా అంతగా ఆడలేదు. ఇక రామ్ చరణ్ నటించిన మరియు ఆచార్య చిత్రాలు విడుదలై దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతోంది. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర అనే ప్రాజెక్ట్‌లో బిజీగా ఉంటే, రామ్ చరణ్ గేమ్ చేంజర్ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈ రెండు చిత్రాలకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ దసరా సందర్భంగా ఈ రెండు చిత్రాల టీజర్లు విడుదలయ్యే అవకాశం ఉంది. దసరా పండుగను పురస్కరించుకుని ఈ టీజర్లు విడుదల చేయాలని చిత్ర బృందాలు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. గేమ్ చేంజర్ సినిమాకు సంగీత దర్శకుడు థమన్, ఇటీవల సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా ఈ దసరాకు టీజర్ ఖచ్చితంగా వస్తుందని కన్ఫర్మ్ చేశారు. మరి విశ్వంభర టీజర్ కూడా అదే సమయంలో విడుదలైతే, ఇది మెగా ఫ్యాన్స్ కోసం డబుల్ ధమాకా అనే చెప్పాలి. విశ్వంభర చిత్రానికి బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫాంటసీ థ్రిల్లర్ గా రూపొందుతుండగా, త్రిష ప్రధాన హీరోయిన్ గా నటిస్తోంది. ఇక సినిమాను వచ్చే సంక్రాంతి సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. మరోవైపు, గేమ్ చేంజర్ చిత్రం ప్రముఖ దర్శకుడు శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కుతోంది. ఈ పొలిటికల్ డ్రామాలో రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, కియారా అద్వానీ హీరోయిన్ గా కనిపించనున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలని చిత్ర బృందం ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉండగా, విశ్వంభర సినిమా చిరంజీవి కెరీర్‌లో మరో ప్రయోగాత్మక సినిమాగా ఉండబోతోందని సమాచారం. ఈ చిత్రంలో చిరు పలు వైవిధ్యమైన పాత్రలు చేయబోతున్నారట. అలాగే, గేమ్ చేంజర్ లో రామ్ చరణ్ పవర్‌ఫుల్ పొలిటికల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాతో శంకర్ తన కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని టాక్. మొత్తం మీద ఈ దసరా పండుగ మెగా అభిమానులకు డబుల్ సెలబ్రేషన్ గా మారనుంది. రెండు సినిమాల టీజర్ల విడుదలతో మెగా ఫ్యాన్స్ కు భారీ కానుక రాబోతోందని ఖచ్చితంగా చెప్పొచ్చు.

# మొదలైన తలపతి విజయ్ ఆఖరి చిత్రం

సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్నచిత్రం 'తలపతి 69' ఈ చిత్రంలో తలపతి విజయ్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు హెచ్ వినోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పట్ల అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనడం విశేషం. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనుంది. అలాగే మలయాళ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మమతా బాయిజు కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటులు ప్రకాష్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ వంటి సీనియర్ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. విజయ్ మరియు అనిరుధ్ కాంబినేషన్ గతంలో పలు విజయాలను అందించినందున, ఈసారి మళ్లీ మాజిక్ చేసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'తలపతి 69' చిత్రం పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరగగా, ఇందులో విజయ్, హెచ్ వినోత్ మరియు మిగతా తారాగణం హాజరయ్యారు. ఈ చిత్రం విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. విజయ్ అభిమానులకు ఈ చిత్రం పండగలాంటిదిగా భావిస్తారు, మరియు ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని నమ్మకంగా భావిస్తున్నారు.




# అతిలోక సుందరిలా నటించడం అసాధ్యం!



రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. సౌత్ నుంచి నార్త్ కి వెళ్లిన నాటి నుంచి ఏదో సినిమాతో బిజీగానే ఉంది. ప్రేమించి నిర్మాత జాకీ భగ్నాని వివాహం చేసుకుంది. అతడిప్పుడు కొన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రకుల్ భర్తకు సహకారంగా నిలుస్తుంది. తాను చేయాల్సిం దల్లా వెనుకుండి చేస్తుంది. జాకీ భగ్నానీ నిర్మించిన సినిమాలు వరుసగా వైఫల్యం చెందడంతోనే ఈపరిస్థితి తలెత్తిందన్నది తెలిసిందే. అయినా రకుల్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని అందిస్తూ ముందుకు సాగుతుంది. ఓ వైపు నటిగా కొనసాగుతూనే మరోవైపు ఇల్లాలుగా ఇంటిని చక్కదిద్దుతుంది. ఆ సంగతి పక్కనబెడితే రకుల్ కి తెలుగు సినిమాలో ఆమధ్య ఓ గొప్ప అవకాశం వచ్చిన సంగతి తెలిసిదే. లెజెండరీ నటులు ఎన్టీఆర్ బయోపిక్ లో భాగంగా శ్రీదేవి పాత్రలో నటించే అవకాశం రకుల్ నే వరించింది. ఎంతో మంది సీనియర్ నటీమ ణులున్నా? వాళ్లందర్నీ కాదని దర్శకుడు క్రిష్ రకుల్ ఏరికోరి తీసుకున్నారు. రకుల్ ఫేస్ కూడా కాస్త శ్రీదేవి రూపానికి దగ్గరగా ఉంటుంది అన్న కారణంగా ఆ ఛాన్స్ వరించింది. దర్శకుడు పెట్టుకున్న నమ్మకాన్ని రకుల్ నిలబెట్టిందనుకోండి. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి తన మనసులో ఏమనుకుంటుందో రివీల్ చేసింది. నా కెరీర్ లో మర్చిపోలేని అద్భుతమైన క్షణాల్లో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రలో నటింటచడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది నాకు ఓ గొప్ప గౌరవం. నాకు తెలిసి ఆమెలాంటి వారు ఎవరూ ఉండరు. తనలా నటించడం కూడా అసాధ్యం అన్నది నా అభిప్రాయం. ఆమె పాత్ర ఓ గొప్ప అనభూతినిచ్చింది. శ్రీదేవి అన్ని భాషల్లోనూ నటించారు. అలా నటించడం చిన్న విషయం కాదు. మూడు షిఫ్టులు పనిచేసిన నటి. ఆమె అంటేనాకెంతో అభిమానం%-% అన్నారు.

# 'దసరా' తర్వాత రవితేజ ధమాకా!

'దసరా' తర్వాత మాస్ మహారాజా రవితేజ ధమాకా మొదలువుతందా? అంటే అవుననే తెలుస్తోంది. ఏంటి ధమాకా అంటే దసరా సందర్భంగా ఉండాలి గానీ...పండగ వెళ్లిన తర్వాత దసరా ఏంటి? అనుకుం టున్నారా? అయితే వివరాల్లోకి వె ళ్లాల్సిందే. రవితేజ కథనాయకుడిగా భాను భోగవరపు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అయితే యాక్షన్ సన్నివేశాల షూటింగ్ కారణంగా రవితేజ గాయపడటంతో తాత్కాలికంగా షూటింగ్ ఆపేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి రవితేజ విశ్రాంతి లోనే ఉన్నారు. ఇల్లు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఇంట్లోనే సమయాన్ని గడుపుతున్నారు. తాజాగా రవితేజ కోలుకోవడంతో మళ్లీ తిరిగి షూటింగ్ ప్రారంభానికి యూనిట్ సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుందని సమాచారం. సుదీర్ఘంగా సాగే షెడ్యూల్ ఇది. ఇందులో కొన్ని యాక్షన్ సన్నివేశాలతో పాటు టాకీ పార్టు చిత్రీకరణ ఉంటుందని సమాచారం. ప్రేక్షకాభిమానులకు మంచి కిక్కిచ్చే రవితేజ మార్క్ సన్నివేశాలు కొన్ని చిత్రీకరిస్తారుట. అనంతరం సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఇవ్వబోతున్నారుట. అది టీజర్ అవ్వొచ్చని గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. మరి అది టీజరా? లేక ఇంకేదైనా వినూత్నంగా ప్లాన్ చేస్తున్నారా? అన్నది తెలియాలి. ఇందులో రవితేజకు జోడీగా శ్రీలీల నటిస్తోంది. ఇద్దరి మధ్య వయసు వ్యత్యాసం ఉన్నా? కెమిస్ట్రీ సూపర్ అని ధమాకా చిత్రం ప్రూవ్ అయింది. అందుకే రాజా మరోసారి ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. పైగా ధమాకా మంచి విజయం సాధించిన చిత్రం. ఆ తర్వాత నటించిన చిత్రాలన్ని ఫ్లాప్ అయ్యాయి. అలా రాజాకి శ్రీలీల ఎంట్రీ అన్నది చిన్న సెంటిమెంట్ గా కూడా కలిసొచ్చింది. ఇందులో రవితేజ ఆర్పీఎఫ్ అధికారి పాత్ర పోషిస్తున్నాడు. అన్ని పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613